ప్రజాశక్తి

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సాగు నీటి ఎద్దడి!

❁ కాల్వల్లో పడిపోయిన నీటి మట్టం ❁ వేలాది ఎకరాల్లో నాట్లు నిలిపివేత
❁ ఎండుతున్న వరి పొలాలు ❁ ఆయిల్ ఇంజన్లకు అదనపు భారం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాడెల్టాలో సాగు నీటిఎద్దడి తీవ్రమైంది. పది రోజులుగా వర్షాలు మొఖం చాటేశాయి. దీనికితోడు ప్రకాశం బ్యారేజీ నుంచి కాల్వలకు అవసరమైన నీరు విడుదల కావడంలేదు. దీంతో దివి తాలూకాలోని కోడూరు, నాగాయలంక మండలాల్లోని వేల ఎకరాల్లో నాట్లు నిలిచిపోయాయి. వేలాది ఎకరాల్లో నాట్లు వేసిన పొలాలు వారాయి. కాల్వల దిగువ ప్రాంతాల్లో పరిస్థితి ఇలా ఉంటే.. ఎగువన ఉన్న పంట పొలాలకు కాల్వల్లోని నీరు పారడం లేదు. పంటలను సంరక్షించుకునేందుకు కాల్వల్లో అడుగున ఉన్న నీటిని తోడుకునేందుకు పది రోజులకొకసారి రైతులు ఆయల్ ఇంజన్లను ఏర్పాటు చేసుకోవాల్సి వస్తోంది. ఇంజన్ కిరాయి, రెండు లీటర్ల డీజిల్‌కు కలిపి ఎకరాకు రూ.400 రైతులపై అదనపు భారం పడుతోంది.

ఖరీఫ్ సీజన్లో కృష్ణా తూర్పు డెల్టాలో 3.80 లక్షల ఎకరాల్లో వరి పంట సాగువుతోంది. ఈ పంటకు నారు పెంచడం మొదలు, నాట్లు వేయడం, కలుపు, దుబ్బు చేత, చిగురు, కంకి పాలు పోసుకునే చివరి దశ వరకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో తూర్పు డెల్టాలోని నాలుగు కాల్వలకు ప్రకాశం బ్యారేజీ వద్ద నుండి క్రమం తప్పకుండా 12,215 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తేనే శివారు భూములకు నీరందుతుంది. ప్రస్తుతం నాలుగో వంతు అంటే 3,800 క్యూసెక్కుల నీరు మాత్రమే తూర్పు డెల్టాలోని కాల్వలకు విడుదలవుతోంది. ఈక్రమంలో వారాబంధీ పద్ధతిలో డెల్టాలోని కాల్వలకు ఐదు రోజులు విడిచి ఐదు రోజుల చొప్పున నీరు విడుదల చేస్తున్నా చాలడం లేదు. ఈ కారణంతోనే వరి నారు అందుబాటులో ఉన్నా కూడా కోడూరు మండలం హంసలదీవి, రామకృష్ణాపురం, ఇరాలి తదితర గ్రామాల పరిధిలోని రెండు వేల ఎకరాల్లో నాట్లు వేయకుండా నిలిపివేశారు. అలాగే నాగాయలంక మండలంలోని చోడవరం రెవెన్యూ గ్రామ పరిధిలోని రెండు వేల ఎకరాల వరి పొలాలు నీరు లేక బీటలు వారాయి.

నవంబర్ నెలాఖరు వరకు నీరందేనా?

పులిచింతల ప్రాజెక్టులో 24 వేల టిఎంసిలు నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం 3 వేల క్యూసెక్కులు నీరు బ్యారేజీలోకి విడుదలవుతోంది. మరో 2 వేల క్యూసెక్కుల నీరు అదనంగా పెంచేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. పట్టిసీమ ఎత్తిపోతల నుండి 20 పంపుల ద్వారా 7,080 క్యూసెక్కుల నీటిని తోడిపోస్తున్నారు. అయితే ఎగువ ప్రాంతాల్లో వినియోగానికి పోను 4,300 క్యూసెక్కుల నీరు మాత్రమే ప్రకాశం బ్యారేజీకి చేరుతోంది. పులిచింతల ప్రాజెక్టు, పట్టిసీమ మొత్తం కలిపి 7,300 క్యూసెక్కుల నీటిలో పశ్చిమ డెల్టా (కెడబ్ల్యూజి) కాల్వకు 2,985 క్యూసెక్కులు సరఫరా (మిగతా 6లో)

నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం చోడవరం వద్ద నెర్రెలిచ్చిన వరి పొలాలు

కాల్వ పేరు	ఆయకట్టు (ఎకరాల్లో)	నీటి సామర్థ్యం (క్యూసెక్కుల్లో)	నీటి విడుదల (క్యూసెక్కుల్లో)
బందరు	1,07,837	3,035	0,800
కెఇబి	1,36,286	1,980	0,900
రైవస్	1,75,000	5,200	1,500
ఏలూరు	1,15,000	2,000	0,600
మొత్తం	5,33,286	12,215	3,800

రైతుల కన్నెర్ర

- సహకార బ్యాంక్‌కు తాళాలు
- ఈనాం భూములను రెవెన్యూలోకి మార్చినా రుణాలివ్వడంలేదని నిరసన

ప్రజాశక్తి - గన్నవరం : తమకు రుణాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న సహకార బ్యాంక్ అధికారుల వైఖరిపై రైతులు కన్నెర్ర చేశారు. ఆగ్రహించిన రైతులు సహకార బ్యాంక్ మెయిన్ గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సంఘటన కృష్ణాజిల్లా బిబిగూడెం సొసైటీలో గురువారం చోటుచేసుకుంది. బిబిగూడెం గ్రామంలో రైతుల ఆధీనంలో ఉన్న భూములు గతంలో ఈనాం భూములుగా నమోదై ఉన్నాయి. దీంతో ఆ భూములు ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో ఎక్కలేదు. ఈ కారణంగా సంబంధిత రైతులు కొన్నేళ్లుగా ఇబ్బందులు పడ్డారు. గన్నవరం ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్....గత ఏడాది ఆ భూములను ప్రభుత్వం ద్వారా ఈనాం నుంచి తొలగింపజేసి సదరు రైతులకు పట్టాలు మంజూరు చేశారు. దీంతో 50 మంది రైతులు ఆ భూములపై హక్కులు పొందారు. సదరు భూములు రెవెన్యూ రికార్డుల్లో ఎక్కడంతో ఈ పాస్ పుస్తకాలు కూడా వచ్చాయి. ఆ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరగడం ద్వారా రిజిస్ట్రేషన్లు కూడా జరుగుతున్నాయి. కానీ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ గన్నవరం బ్రాంచ్‌లో ఆ భూములకు రుణాలు ఇవ్వడం లేదు. దీనిపై మేనేజర్‌ను రైతులు ప్రశ్నించగా, ఈనాం భూములకు పట్టాలు ఇచ్చినా తాము రుణాలు ఇవ్వడానికి అవకాశం లేదని చెబుతున్నారు. బ్యాంక్ సిఇఒ సైతం ఆయనకు వంత పలకడంతో బిబిగూడెంలో రైతులు బ్యాంకు చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోయారు. చివరికి ఆగ్రహించి బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయానికి తాళం వేశారు. అధికారులు దిగొచ్చి రుణాలిస్తేనే తాళం తీస్తామని, లేకపోతే తమ ఆందోళనను కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. దీనిపై సహకార బ్యాంక్ చైర్మన్ బోయపాటి మురళీకృష్ణను వివరణ అడగ్గా, రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కిన భూములకు రుణాలు ఇవ్వడం కుదరదని బ్రాంచ్ మేనేజర్, సిఇఒ చెప్పడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఇలాగైతే రైతులు రోడ్డెక్కడం ఖాయమన్నారు.

బ్యాంక్ అధికారుల వైఖరి సరికాదు : రైతు సంఘం

రైతులకు రుణాలు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్న బ్యాంక్ అధికారుల వైఖరిని ఎపి రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి ఎస్.సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. అధికారులు స్పందించకపోతే రైతుల ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు.

అసమానతలే ఇతివృత్తాలుగా...

- సమాజంలో వివక్షపై విద్యార్థినుల ప్రదర్శనలు
- ఆలోచింపజేసిన 'సేఫ్' సాంస్కృతికోత్సవాలు

విద్యార్థుల సాంస్కృతికోత్సవాలతో నగరంలో 'సేఫ్' హంగామా చేసింది. సమాజంలో మహిళలు, యువత, విద్యార్థునుల పట్ల సాగుతున్న వివక్షపై వివిధ రూపాల్లో ప్రదర్శించిన కళా రూపాలతో విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో సందడి నెలకొంది. స్టెప్ ఎ హెడ్ ఫర్ ఈక్వాలిటీ (సేఫ్), కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మాస్యూటికల్ కళాశాల సంయక్త ఆధ్వర్యాన గురువారం అంతర కళాశాలల సాంస్కృతికోత్సవాలు ప్రారంభమయ్యాయి. సమాజంలో నెలకొన్న అసమానతలు, జరుగుతున్న దారుణాలను ఇతి వృత్తాలుగా చేసుకుని తమలోని సృజనాత్మకతను జోడించి విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆలోజింపజేశాయి. ఈవ్‌టీజింగ్, యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులు, ఇంటా బయటా హింస తదితర సంఘటనలను ఏవిధంగా ఎదుర్కోవాలో విద్యార్థి లోకానికి కళ్లకు కట్టినట్లుగా చూపారు. వివిధ ప్రాంతాలకు చెందిన 19 కళాశాలల నుండి సుమారు 500 మందికిపైగా విద్యార్థులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు.

(పూర్తి వివరాలు, చిత్రాలు 4వ పేజీలో)

కలెక్టర్, జెసిలను కలిసి జ్యోతి సురేఖ

ప్రజాశక్తి - విజయవాడ : యువ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. చైనాలోని హాంగ్‌జౌలో ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన జ్యోతి సురేఖ ఆర్చరీ విభాగంలో మూడు స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా జ్యోతి సురేఖ విధులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ రికార్డులు తిరగరాస్తూ సరికొత్త చరిత్ర లిఖిస్తూ ఆసియా క్రీడల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ కీర్తిని సువర్ణాక్షరాలతో లిఖించిన జ్యోతి సురేఖను యువ క్రీడకారులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

డిఐపిఆర్ అడ్మినిస్ట్రేటివ్, మీడియా హాల్‌ను ప్రారంభిస్తున్న టి.విజయ కుమార్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జెసి పి.సంపత్‌కుమార్, డిఐపిఆర్‌వో యు.సురేంద్రనాథ్, డిపిఆర్‌ఒ ఎస్.వి.మోహన్‌రావు

ప్రజల చెంతకు సంక్షేమ పథకాల చేరువలో

మీడియా పాత్ర కీలకం

- ఐఅండ్‌పిఆర్ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి
- డిఐపిఆర్ అడ్మినిస్ట్రేటివ్, మీడియా హాల్‌కు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : సంక్షేమ ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో సమాచార శాఖ సేవలు చాలా కీలకమైనవని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలను, సమాచార శాఖ సేవలను విస్తృతంగా ప్రజలకు చేరువ చేయడంలో (మిగతా 6లో)

7న బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-నందిగామ

నవంబర్ 7వ తేదీన విజయవాడలో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి నందిగామ సుందరయ్య భవనంలో సిపిఎం నందిగామ కమిటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. వర్షాభావం వల్ల

మాట్లాడుతున్న డివి కృష్ణ

ఎన్టీఆర్ జిల్లాలో ఎండిపోతున్న పంట పొలాలకు ఎన్ఎస్పి సాగర్ కాలవలు ద్వారా సాగునీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత నెల రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా పత్తి, మిర్చి, మొక్కజొన్న, మాగాణి పంటలు పూర్తిగా నెరలిచ్చి ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలు మరమ్మతులు చేయించి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి పంటలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగునీటి జలాల విడుదలపై ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా సభ్యులు చనుమోలు సైదులు, సిపిఎం పట్టణ కార్యదర్శి కట్టారపు గోపాల్, నాయకులు కర్రి వెంకటేశ్వరావు, బచ్చలకూర లాజర్, గోపి నాయక్, షేక్ హుస్సేన్, బత్తుల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, నాగరాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా మూఢనమ్మకాలను పారద్రోలి,శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా జె వి వి ప్రధాన కార్యదర్శి లెక్కె పోగు గంగాధర్ పేర్కొన్నారు .గురువారం మండలంలోని పెనుగొలను, సత్యాలపాడులలో ఉన్న హైస్కూల్స్‌లో సైన్స్‌పై

అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెకుముకి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టుల్లో తరచు విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ముందుగా జేవివి ప్రతినిధి కే. అప్పారావు ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఎం కృష్ణ,ఎం శేషంరాజు, జెవివి ప్రతినిధులు రామ్ ప్రదీప్, కే.శేషగిరి, పి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వత్సవాయి: రాష్ట్రంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలన్న సంకల్పంతో సిఎం జగన్ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను

అన్నారు. వత్సవాయి గ్రామంలో రూ.35 లక్షలతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమైక్య భవనం శంకుస్థాపన, ఎఫ్‌పిఒ కలెక్షన్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పిటిసి యేసుపోగు దేవమణి, జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు గుత్తా శంకర్రావు, వైస్ ఎంపీపీ కోలికపోగు వెంకటేశ్వర్లు, మండల సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, తిరుపతమ్మ తల్లి దేవస్థానం డైరెక్టర్ పద్మా రమాకాంత్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: టౌన్ పరిధిలో గల విశ్రాంత ఉపాధ్యాయుడు కొనపర్తి కోటేశ్వరరావు (79) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా దాదాపు 35 సంవత్సరాలు కోటేశ్వరరావు సేవలందించారు. మండల ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కోటేశ్వరరావు మృతికి సంతాపం తెలిపారు.

1.60 లక్షల మందికి ఇళ్లపట్టాలు : కలెక్టర్

ప్రజాశక్తి-మైలవరం: జిల్లాలో అర్హులైన 1.60 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చామని కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు. మండలంలోని చంద్రాలలో వైఎస్ఆర్ జగన్ అన్న కాలనీలో గురువారం సామూహిక గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా 82 వేల గృహాలు పూర్తయ్యాని అన్నారు. చంద్రాల గ్రామానికి ధీటుగా నాలుగు ఎకరాల లేఅవుట్‌లో 160 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా 63 మంది పక్కా గహాలు నిర్మించారన్నారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నవరత్నాలలో భాగమైన నిరుపేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు పక్కా ఇంటి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసిబి చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, జడ్పిటిసి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి-నందిగామ: జిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమాన్ని గురువారం రాత్రి నందిగామ యూటీఎఫ్ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జిపిఎస్ స్కీముని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమన్నారు. ముఖ్యమంత్రి మాట తప్పే విధంగా సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తీసుకొచ్చి ఉద్యోగుల జీవితాల్లో చీకటి నింపారన్నారు. జిల్లా సహాధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ హరినాధరెడ్డి, అల్లిక నరసరావు, బెనర్జీ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రామారావు, సైదులు పాల్గొన్నారు.

ఆర్మీ వింగ్‌కు ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్‌సిసి ఆర్మీ వింగ్ ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికలో ఎల్బీఆర్‌సీఈ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 52 మంది ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బలందర్ సింగ్ మాట్లాడుతూ ఎన్సిసి విభాగం ద్వారా రక్షణ దళంలో దేశ సరిహద్దులలో పురుషులతో పాటు స్త్రీలకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారి రాజ్పాల్, కళాశాల ఎన్సిసి ఇన్చార్జి ఆర్ పవిత్ర పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే దేశ ప్రగతి : వనజ

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహిళా అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని జాతీయ మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షులు అక్కినేని వనజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర పదో మహాసభ గుండు సావిత్రమ్మ ప్రాంగణంలో గురువారం చిట్టినగర్ వద్ద శ్రీ కామాక్షి విశ్వ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నగర ఆఫీస్ బేరర్స్ ఓర్సు భారతి, డి

సభలో మాట్లాడుతున్న అక్కినేని వనజ

సీతారావమ్మ అధ్యక్షతన జరిగింది. వనజ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం అవ్వాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, ప్రధాని నరేంద్ర మోడీ మీడియాపరంగా చెప్పడం వారికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడారు. ముందుగా మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పల్లా దుర్గాంబ పతాకావిష్కరణ చేశారు. నగర మహిళా కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, వంటగ్యాస్ రూ.500కు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇవ్వాలని, పట్టాలు లేని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తదితర తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

డిసెంబర్ నాటికి టిడ్కో ఇళ్లు పంపిణీ : ఉదయభాను

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దిన టిడ్కో ఇళ్ల పంపిణీ డిసెంబర్ చివరికి అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో తుది దశకు చేరుకున్న టిడ్కో ఇళ్ల పనులను బుధవారం రాత్రి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత ప్రభుత్వం అసమర్ధత వల్లే ఇళ్ల పంపిణీలో జాప్యం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఎలక్ట్రికల్ డిఈ శ్రీనివాసరావు, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిల్లకల్లు రోడ్డు కృష్ణానగర్ నుండి ఆర్టిఓ కార్యాలయం వరకు రూ.40 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును బుధవారం రాత్రి ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కాసర్ల బాలస్వామి, మండల సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామల పాల్గొన్నారు.

ఆటోనగర్ వద్ద జాతీయ రహదారిపై నూతన బస్టాండ్ నిర్మాణం పనులను గురువారం ఆర్టీసీ ఆర్ఎం దానంతో కలిసి ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ హైవే బస్టాండ్ ఏర్పాటు చేయడం వల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు కనకపుడి భాస్కర్‌రావు అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు : సామినేని

ప్రజాశక్తి-వత్సవాయి: రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని చెరువు మాదారం ట్యాంకును గురువారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నందిగామ బ్రాంచ్ కెనాల్‌కు చెరువు మాదారం ట్యాంకు నుండి నీటిని విడుదల చేయాలని అక్కడి అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో నందిగామ బ్రాంచ్ కెనాల్‌కు సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, పెనుగంచిప్రోలు మండలం మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, నాయకులు జంగాల వాసు, ఈఈ సంతోష్, జేఈ గోపాల్ పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదలకు మేలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మండల కేంద్రంలోని తూర్పు దళితవాడ సచివాలయం-2 పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాలు పేదల జీవితాల్లో నూతన కాంతులను నింపుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ఎంపీపీ మార్కపుడి గాంధీ, జేడ్పిటిసి వూట్ల నాగమణి, మైనింగ్ పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, కనకపూడి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో చేపట్టిన పనులను కార్పొరేటర్ బోయి సత్యబాబు గురువారం పరిశీలించారు. 2021 మంజూరైన సిసి రోడ్డు పనులు పాత బిల్లులు రాలేదని గుత్తే దారులు పనులు చేపట్టకపోవడంతో ప్రజల యొక్క ఇబ్బందులను కార్పొరేటర్ బోయి సత్యబాబు విఎంసి కమిషనర్ పుండ్కర్ దష్టికి పలుమార్లు తీసుకువెళ్లి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో సిసి రోడ్డు రిపేర్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. పనులు నాణ్యత పరంగా సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎఇ, ఇమ్యూనిటీ సెక్రటరీకి ఈ సందర్భంగా కార్పొరేటర్ సత్యబాబు తెలియజేశారు.

మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు పొందాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మారుతున్న కాలానికి మారుతున్న నేర ప్రవృత్తికి అనుగుణంగా నేరాలు అరికట్టడంలో పోలీస్ అధికారులు అప్డేట్ కావాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సూచించారు. ముఖ్యంగా పేదలకు సత్వర న్యాయం అందించడంలో పోలీసు అధికారులు సత్వరమే స్పందించాలన్నారు. కృష్ణాజిల్లా అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ పి జాషువా అధ్యక్షతన జిల్లా పోలీస్ కార్యాలయం స్పందన మీటింగ్ హాల్లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు విధుల్లో కుల మత విచక్షణ లేకుండా నిష్పక్షపాతంగా నిజాయితీగా వ్యవహరిస్తూ మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు పొందాలన్నారు. పోలీసు విధులు, కుటుంబంతో తగిన సమయం గడపటం ఈ రెండు బ్యాలెన్స్ చేసుకున్నప్పుడే సరైన నిర్ణయాలు తీసుకుంటారని, తద్వారా పోలీస్ శాఖలో, కుటుంబానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. పోలీస్ అధికారులు మార్పునకు సిద్ధం కావాలని, ఇగోలకు పోవద్దని, సిటిజన్ ఫ్రెండ్లీ నేచర్ తో వ్యవహరించాలని సూచించారు. జిల్లా ఎస్పి పి జాషువా మాట్లాడుతూ దైనందిన పోలీసింగ్ లో ప్రాధాన్యతలు గుర్తించి, నేరం జరిగినప్పుడు సత్వర రెస్పాన్స్ వంటి పలు అంశాలు, ఆయా పోలీస్ అధికారుల పెర్ఫార్మెన్స్ వార్షిక, అర్ధవార్షిక నేర నివేదికలలో తేటతెల్లమ వుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్పి లు శ్రీ హరి బాబు, ఎస్వి డి ప్రసాదరావు, జిల్లాలో పోలీస్ సబ్ డివిజనల్ అధికారులు, సీఐలు, ఎస్సైలు, దిశా అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల దుష్పరిణామాల పట్ల గ్రామసభలు నిర్వహించాలి :కలెక్టర్

జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ఫలితాలు, తద్వారా కుటుంబాల్లో ఏర్పడే దుష్పరిణామాల పట్ల తగిన అవగాహన కల్పించుటకు గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ పి రాజాబాబు సూచించారు. కృష్ణాజిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టే చర్యల్లో కృష్ణాజిల్లా ముందు వరుసలో ఉండడం పట్ల కలెక్టర్ పోలీస్ అధికారుల కృషిని అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే దుష్ఫలితాలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు తగిన అవగాహన కల్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కోడూరు : రోడ్డు ప్రమాదంలో కోడూరు మండల పరిధిలోని శ్రీ రామపురం గ్రామానికి చెందిన యానాది మహానాడు యూత్ ప్రెసిడెంట్ కోనేటి సుదర్శన్(27) మతి చెందారు. ఈనెల 10వ తేదీన సుదర్శన్ కిరాయి వాహనానికి డ్రైవింగ్ కి బెంగళూరు వెళ్లి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా పడిన సుదర్శన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మతి చెందాడని యానాది మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా విజయబాబు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు..

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని బుద్ధవరం రోడ్డులోని పి. రంగారావుకు చెందిన తిరుమల రైస్ ట్రేడర్స్ లో గురువారం పీడీఎస్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. షాపులో ఆక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. పిడిఎస్, రెవెన్యూ అధికారులు ఈ తనిఖీలు పాల్గొన్నారు. పది రోజులు వ్యవధిలోనే రేషన్ బియ్యంతో రెండవ సారి పట్టుబడినట్లు చెప్పారు.

వాహన పూజ రుసుములు పెంపు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : హనుమాన్ జంక్షన్ లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో వాహనాల పూజకు రుసుమును ఖరారు చేసినట్లు దేవాలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ద్విచక్ర వాహనానికి, కారు పూజల నిమిత్తం రుసుమును పెంచినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనానికి గతంలో రూ.25 ఉండగా. దాన్ని , ప్రస్తుతం రూ.50కి పెంచామని, అలాగే కారు, ఆటోలకు రూ.50 రుసుము ఉండగా, ప్రస్తుతం 100 కి పెంచామన్నారు. నాలుగు చక్రాలు పైబడిన వాహనాలకు పూజ రుసుము 200 కి నిర్ధారించినట్లు ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. పూజల రుసుము పెంపుదల విషయంలో భక్తులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేటి నుండి పది రోజుల్లోగా కార్యాలయానికి లిఖిత పూర్వకంగా తెలపాలని ఆయన కోరారు.

7న మహాప్రదర్శనను జయప్రదం చేయండి : ఆర్.రఘు

ప్రజాశక్తి-చల్లపల్లి. నవంబర్ 7వ తేదీన విజయవాడలో జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో గురువారం మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమైన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ వలన అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్ట కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం 161 వ పేద దేశంగా గుర్తించబడిందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశం ఆర్థిక వెనకబడిందని విమర్శించారు. మోడీ విధానాలను తిప్పి కొట్టేందుకు ప్రతి కార్యకర్త సిద్ధపడాలన్నారు. పత్రిక స్వేచ్ఛ ను కేంద్ర ప్రభుత్వం హరించిందని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకంగా మాట్లాడు

మాట్లాడుతున్న ఆ రఘు

తున్న మేధావులను, కవులను రచయితలను జైళ్లలో పెట్టిందన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దన పూడి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, సిహెచ్ గంగాభవాని, మాతంగి లక్ష్మయ్య, బండారు కోటేశ్వరరావు పాల్గొన్నారు

లక్ష్మణరావుకు సన్మానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు కు ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ వారిచే గౌరవ సత్కారం లభించింది. ప్రజల ఆరోగ్య విషయం ఫార్మసిస్ట్ బాధ్యతలను, సేవలను గుర్తించి మొట్ట మొదటిసారిగా ఫార్మసీ విద్యార్థులకు, అధ్యాపకులకు, కళాశాల ప్రిన్సిపల్స్ కు ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిలింగ్ సన్మానించింది. ఈ సందర్భంగా గుంటూరు వైద్య కళాశాలలో ఫార్మా 23 అవార్డులను ప్రధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె హేమచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావుకు అవార్డును ప్రశంస పత్రాల తో పాటు మెమొంటోని అందజేశారు.

విద్యార్థి దశ నుండే సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు చిన్నతనం నుండే సేవా భావాన్ని అలవర్చుకోవాలని విజయవాడ చిల్డ్రన్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ కన్వీనర్ గోన సాంబశివరావు అన్నారు. గురు వారం ముస్తాబాద నవభారత్ హై స్కూల్ నందు సింగ్ నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ జకీర సుల్తాన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగ్ నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వీస్ ఆక్టివిటీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల నుండి సేకరించిన దుస్తులను పరిశీలించారు. గబ్బర్నింగ్ బాడీ సభ్యులు శ్రీ ఆరుమళ్ళ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇలా సేకరించిన దుస్తులను పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి తండాలలో ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు షేక్ ఇమామ్, గవర్నింగ్ వాడి సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ జె స్టీవ తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలు

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 204 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో 1,03,023 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి గత సెప్టెంబర్ నెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శిబిరాలను సజావుగా నిర్వహి స్తున్నామన్నారు. ప్రజలందరి ఆరోగ్యం పరిరక్షించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బహత్తర కార్యక్రమాన్ని సంకల్పించిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల ఇంటి గడప వద్దకే కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి ఇంటికి వాలంటీర్లు, ఏఎన్ఎంలు వచ్చి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సమీపంలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వైద్య ఆరోగ్య శిబిరాలకు వచ్చి వైద్యులకు చూపించుకుని మందులు ఉచితంగా పొందుతున్నారన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలం లోని అంగలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో "జగనన్నఆరోగ్య సురక్ష" గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ పరిధిలోని నుండి వచ్చిన ప్రజలు వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 721 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి మేడేపల్లి రవి కుమార్ , ఉప సర్పంచ్ సురేష్ , వైద్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పెనమలూరు :** పెనమలూరు మండలంలోని పెదపులి పాక గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 575 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటూరు శ్రీనివాస చౌదరి, పెనమలూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, ఎండిఓ సునీత శర్మ, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** వైద్య శిబిరాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనగాని రవి అన్నారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** దేశంలో ఎక్కడ లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించడం జరిగిందని ఎంపీపీ ఎర్రగొల్ల నగేష్ అన్నారు.బాపులపాడు మండలం వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ నగేష్, సర్పంచ్ పిల్ల అనిత ప్రారంభించారు. క్యాంపులో వద్దులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నాటక అకాడమీ డైరెక్టర్ నక్క గాంధీ, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని వైద్య శిబిరాన్ని సందర్శించి స్టాల్స్ ఏర్పాటు వైద్య పరీక్షల నిర్వహణ, రోగులకు మందులు అందించడాన్ని పర్యవేక్షించారు. 961మంది నీ పరీక్షించి కొంతమందికి కళ్లజోళ్లు అందజే శామని డాక్టర్ కిరణ్మయి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దూసరి నిర్మల, గ్రామ కన్వీనర్ గూడపల్లి రత్న సుధాకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడెబోయిన బాబి, పిఏసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరెసా పాల్గొన్నారు.

పెదపులిపాకలో..

గుడ్లవల్లేరు మండలంలో...

ఉపాధి హామీలో అవకతవకలను ఉపేక్షించం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు సకాలంలో కూలీ చెల్లించవలసిన బాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బందిదేనని కృష్ణాజిల్లా అంబుడ్స్ పర్సన్ కర్రపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మచిలీపట్టణం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా తనిఖీలో పాల్గొని పథకం అమలు తీరుని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో వేజ్ సిక్కర్సకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా, ఏదైనా అవినీతి జరిగితే తన దష్టికి తీసుకురావాలని కోరారు. ఏ స్థాయిలో అవకతవకలకు పాల్పడిన చర్యలు తప్పవని అన్నారు. పథకం అమలులో లోపాలు ఉన్నా , వేతన దారులకు నష్టం కలిగిన తన దష్టికి 78937 55 794 తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

31వ రోజుకు దీక్షలు

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : చంద్ర బాబు అరెస్ట్ ను నిరసిస్తూ స్థానిక నియోజక వర్గ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కు 31 వ రోజుకి చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మొదట చంద్రబాబు 3 వేల కోట్లు అవినీతి చేశారని, తరువాత 371 కోట్లని, చివరికి 27 కోట్ల రూపాయలు అవినీతి జరిగింది అని ఆరోపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి బాబా ప్రసాద్, పార్టీ నాయకులు గొర్రెపాటి గోపి చంద్, వెంకన్న, కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము, ఫణి కుమార్,గనిపిసెట్టి గోపాల్,గోకుల్ శివ,లంకిసెట్టి నీరజ,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో నిత్యావసరాలతోపాటు అన్నివస్తువుల ధరలు, కరంటు, బస్సు చార్జీలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతూ రానున్న ఎన్నికల్లో ఓటుద్వారా తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ నజీర్ అన్నా రు. స్థానిక 18వ వార్డులో గురువారం పర్యటించి టీడీపీ మినీ మేని ఫెస్టో భవిష్యత్తు గ్యారెంటీ, బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అసమానతలే ఇతివృత్తాలుగా...

● సమాజంలో వివక్షపై విద్యార్థినుల ప్రదర్శనలు ● ఆలోచింపజేసిన 'సేఫ్' సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో సేఫ్ (స్టెప్ ఎ హెడ్ ఫర్ ఈక్వాలిటీ) – కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మాస్యూటికల్ కళాశాల సంయక్త నిర్వహణలో జరుగుతున్న అంతర కళాశాలల సాంస్కృతిక ఉత్సవాలు ఆలోచింపజేశాయి. సమాజంలో ఉన్న అసమానతల గురించి విద్యార్థులు చక్కగా చేసి చూపించారు. తొలిరోజు స్కిట్, డ్రామా, మైమ్, మిస్టర్ అండ్ మిస్ సేఫ్, సెల్ఫ్ డిపెన్స్‌పై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నగరం నుండే కాక జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని 19 కళాశాలల నుండి సుమారు 500 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని సృజనాత్మకతను బయటకు తీసి సమాజంలో జరుగుతున్న దారుణాలు, మహిళల ఇబ్బందులు గురించి తమ తమ స్కిట్లలో చక్కగా చేసి చూపించారు. అన్ని పోటీలకు లింగ సమానత్వం, అసమానత, హింస థీమ్‌గా ఇచ్చారు. నగరంలోని లయోలా కళాశాల విద్యార్థులు ముఖానికి రంగు పూసుకుని ముఖాభినయంతో తమ హావ భావాలతో సమాజంలో జరుగుతున్న అంశాలను ఇతివృత్తంగా చక్కగా చేసి చూపించారు. అలాగే డిబెట్‌లో కుటుంబ వ్యవస్థ గురించి, కుటుంబంలో తీసుకునే నిర్ణయాలు వాటి ఇతి వృత్తాలుగా తీసుకుని నగరంలోని సిద్ధార్థ, లయోలా, నలంద విద్యార్థులు నిర్వహించిన డిబెట్ చూపరులను ఆలోచింపచేసింది. పురుషాధిక్యత సమాజంలో ఏవిధంగా ఉన్నదో కూడి విద్యార్థులు నేటి సమాజం గురించి తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ పోటీలకు సంబంధించి రోజువారీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రతిఘటన ఏవిధంగా చూపాలో విద్యార్థులు తెలియజేశారు. ఈవ్‌టీజింగ్, యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులు, ఇంటా బయటా హింస తదితర సంఘటనలను ఏవిధంగా ఎదుర్కోవాలో తెలియచేశారు.

మిస్టర్ అండ్ మిస్ సేఫ్...

ఇది పూర్తిగా వ్యక్తిత్వ పోటీగా నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత ఆసక్తులతో పాటు వివక్షతపై వ్యక్తిగత అభిప్రాయాలను ఇందులో తెలియచేస్తూ విద్యార్థులు వ్యక్తిగత అంశాల పోటీల్లో పాల్గొన్నారు. 13వ తేదీన శుక్రవారం ప్లాష్‌మాబ్, స్ట్రీట్ ప్లే, డిబెట్ అంశాల్లో పోటీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేయనున్నారు.

ప్రతి రంగంలోనూ మహిళల పాత్ర

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ రామమోహనరావు

ఎన్నో ఆంక్షలను చేధించుకుంటూ మహిళలు ప్రతీ రంగంలో గణనీయమైన పాత్ర నిర్వహిస్తున్నారని, ఇది సమ సమాజ స్థాపనకు ఉపయోగపడుతుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ రామమోహనరావు అన్నారు. సేఫ్ (స్టెప్ ఎ హెడ్ ఫర్ ఈక్వాలిటీ) – సిద్ధార్థ ఫార్మశీ కళాశాల సంయుక్తంగా విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జరుగనున్న అంతర కళాశాలల సాంస్కృతిక ఉత్సవాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో లింగ సమానతపై చైతన్యం కల్పించడం కోసం ఇటువంటి సాంస్కృతిక పోటీలను నిర్వహించడం పట్ల సేఫ్ టీమ్‌ని ఆయన అభినందించారు. నేటికీ కొన్ని చోట్ల మహిళలు, విద్యార్థినులకు చదువు కోసం కొన్ని అడ్డంకులు ఉన్నాయన్నారు. స్టేట్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ చాగంటి ఉషా రాజ్యలక్ష్మి, సిద్ధార్థ అకాడమి అధ్యక్షులు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో, ప్రతి ఇంట్లో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. సేఫ్ అధ్యక్షులు జి.జ్యోత్స్న మాట్లాడుతూ పురుషాధిక్య భావజాల ప్రభావాల నుండి నేటి సమాజం పూర్తిగా బయటపడలేదన్నారు. మన ఆచారాలు, కట్టుబాట్లు, సంప్రదాయాలు, సనాతన ధర్మాలు సమాజంలో నేటికీ తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. వాటి నుండి బయటపడితే స్త్రీలు, స్వేచ్ఛా సమానత్వం, స్వాతంత్ర్యం సాధించలేరన్నారు. సమాజంలో స్త్రీలకు సముచిత స్థాణం కల్పించాలని వారి రక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. స్త్రీ పురుషులలో ముఖ్యంగా యువతరంలో ఈఅంశాలపై అవగాహన పెంచేందుకు విస్తృత చర్చ జరగాలని ఇందులో భాగంగానే సేఫ్ సంస్థ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచంట సునీత, కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ చెంచు లక్ష్మీ, సేఫ్ కమిటీ సభ్యులు పి.వాణి, రత్న లక్ష్మీ, సుమ ఆట్లూరి, ఉషారాజ, పలువురు పాల్గొన్నారు.

డిబెట్

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ రామమోహనరావు సత్కరిస్తున్న నిర్వాహకులు

పోస్టర్ ప్రదర్శన

ప్రభుత్వం సహకరించకున్నా జాతీయ క్రీడల్లో పాల్గొంటాం : పురుషోత్తం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేకుండా తొలిసారిగా గోవాలో నిర్వహించనున్న 37వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బృందం పాల్గొంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం (ఏపీఓఏ) అధ్యక్షుడు ఆర్కే పురుషోత్తం తెలిపారు. గురువారం విజయవాడలోని హోటల్ ఐలాపురంలో జాతీయ క్రీడలకు అర్హత సాధించిన క్రీడాకారులతో క్వాలిఫైడ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ స్టేట్ అసోసియేషన్ల సమావేశంతో ఏపీఓఏ సమావేశం నిర్వహించింది. సంఘాల సమావేశం ముగిసిన అనంతరం ఏపీఓఏ అధ్యక్షుడు ఆర్కే పురుషోత్తం మీడియాతో మాట్లాడారు. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) నుంచి గుర్తింపు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) తమ సంఘంతో సమావేశాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. నేషనల్ గేమ్స్-క్వాలిఫైడ్ గేమ్స్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం కావాలని శాప్ అధికారులను కోరిందనీ అయితే వారి నుండి ఎటువంటి స్పందనా లేదన్నారు. ఈ దశలో ఏపీఓఏ ఖర్చులు భరించి గోవా జాతీయ క్రీడలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ మునుపటి సంవత్సరంలో ఏపీఓఏని మోసం చేసిందన్నారు. రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించినా ఇంతవరకు ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ సమావేశంలో ఎపిఒఎ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ బ్రహ్మాజీ, బి వెంకటరామయ్య, చెఫ్ డి మిషన్ వైవి శివకుమార్, డిప్యూటీ చెఫ్ డి మిషన్లు సిహెచ్ వేణుగోపాల్, జి శశికాంత్, సపోర్టింగ్ స్టాఫ్ ఎంవి మాణిక్యాలు, ఎన్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఊర చెరువు సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక కంచెను గురువారం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించు నిమిత్తం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఊర చెరువు అభివృద్ధికి ఊర చెరువు చుట్టు ప్రక్కల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, గుంజ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ కార్మికుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెంటి శ్రీను (56) ఈ నెల 9వ తేదీన వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వెళ్లాడు. మంచినీటి కోసం మునేటికి వెళ్లగా కాలు జారింది. గురువారం ఉదయం మునేటిలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. శ్రీనుకి భార్య వెంకట్రావమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రముఖులకు దసరా ఆహ్వానపత్రికలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై జరుగు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణని కలిసి, పండితులచే ఆశీర్వచనం మరియు శ్రీ అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవములు-2023 విచ్చేయవలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామరావు అందజేశారు. అలాగే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ కరికల వలెవన్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర స్వామీజీని కలిసి వేదపండితులచే వేదాశీర్వచనం అందజేసి, అనంతరం శ్రీ అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవములు-2023 ఆహ్వాన పత్రికను, అమ్మవారి ప్రసాదం అందజేసి దసరా మహోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

దుర్గగుడిలో హుండీల లెక్కింపు కార్యక్రమం మహామండపం ఆరవ అంతస్తులో గురువారం నిర్వహించారు. 16 రోజులకు నగదు సంబంధించిన హుండీలను లెక్కించగా నగదు రూ.2,30,88,508 లు, బంగారం 671 గ్రాములు, వెండి 5.615 కిలోలు, ఈ- హుండీ ద్వారా రూ.80,103 యాత్రికులు సమర్పించుకున్నారు. లెక్కింపును ఇఒ కె.ఎస్ రామారావు, పాలకమండలి సభ్యులు బుద్ధా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, దేవాదాయ శాఖ అధికారులు, ఎస్‌పిఎఫ్, పోలీసు సిబ్బంది పర్యవేక్షించారు.

ప్రజల సొమ్ము కార్పొరేట్లకు ధారాదత్తం

- సిపిఎం ప్రజా రక్షణ భేరిలో కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ సాగుతున్న సిపిఎం ప్రజా రక్షణ భేరి ప్రచార యాత్రలు గురువారం కష్ణాజిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండవ రోజు బాపులపాడు మండలలో కొనసాగింది. గురువారం ఉదయం బిజెపి విధానాలు సామాన్యులపై ఎలాంటి ప్రభావం చూపాయో తెలియజేస్తూ, ఉద్యోగ, కార్మికులకు జరుగుతున్న నష్టాలను ప్రజలకు వివరిస్తూ యాత్ర హనుమాన్ జంక్షన్ నుండి ఇందిరానగర్, పెరికిడు, ఎస్ఎన్ పాలెం, కే సీతారాంపురం, కానుమోలు, దంటగుంట్ల, కాకులపాడు, అప్పారావుపేట మీదుగా ఆరుగొలను,బండారు గూడెం,ఏ సీతారాంపురం నుండి తిప్పనగుంట సిరివాడ, వరకు కొనసాగింది. అనంతరం ఆరుగొలను ,సిరివాడ గ్రామాలలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణాజిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై భారాలు మోపి ఆర్థిక అసమానతలు పెంచుతున్నాయని విమర్శించారు. మతోన్మాదంతో ప్రజల మధ్య ఐక్యతను బిజెపి దెబ్బతీస్తోందన్నారు.ప్రజల సొమ్మును కార్పొరేట్లకు రాయితీల రూపంలో ధారదత్తం చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటినా కనీసం పట్టించుకోవడంలేదని వాపోయారు. జిఎస్‌టి పేరుతో ప్రజలపై దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. బిజెపి నీతిమాలిన చర్యలకు రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన మద్దతు ఇవ్వడం దారుణమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అరాచక పాలనను ప్రజలకు తెలియ జేయాలని ఉద్దేశంతో ఈ యాత్ర చేయడం జరుగుతుందన్నారు .దేశాన్ని బిజెపి, నుండి రక్షించుకో వాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు అన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ సాగుతున్న సిపిఎం ప్రజారాక్షణ బేరి ప్రచార యాత్రలు శుక్రవారంతో బాపులపాడు మండలంలో ముగిసిందని శనివారం నుంచి ఉంగుటూరు మండలంలో కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లం వెంకటేశ్వరరావు, టీవీ లక్ష్మణ స్వామి, బాపులపాడు మండల సిపిఎం నాయకులు ఆంజనేయులు, కోరం రవి కోరం ప్రభాకర్ అబ్దుల్ బారి ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.వెంకయ్యనాయుడు

యువత నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం) : భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గురువారం స్వర్ణ భారత్ ట్రస్ట్ లో శిక్షణ పూర్తి అయిన మరియు ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 450 మంది గ్రామీణ యువతీ యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా 32 మంది యువతులకు ఉచిత కుట్టు మెషిన్స్ మరియు 50 మంది ప్లంబింగ్, సోలార్ శిక్షణను పూర్తి చేసిన యువకులకు టూల్ కిట్స్ అందచేసారు. వెంకయ్య నాయుడు గారు మాట్లాడుతూ యువత నైపుణ్యాలు నేర్చుకొని జీవితంలో స్టిరపడాలని ఆకాంక్షించారు. పని పట్ల ఇష్టం పెంచుకొని కష్టపడితే నష్టపోయేది లేదన్నారు. మంచి అలవాట్లు, ప్రకతితో మమేకం, మంచి స్నేహితులు, శారీరక శ్రమ, తోటివారికి సహాయ పడడం వంటి మంచి అలోచనలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. జీవితం విలువైనది అని, ఈ రోజు మన కష్టానికి తగిన ప్రతిఫలం భవిష్యత్ లో పొందాలంటే యువత తమ నైపు ణ్యాలను మెరుగుపరచుకోవాలని ఆకాంక్ష వెలిపరచారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ ఈ దిశగా యువతకు నైపుణ్య శిక్షణను ఉచితంగా అందించడమేకాక వారికి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు అభివర్ణించారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌ను అభినందిస్తున్న డిఇఒ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి : డిఇఒ

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని తాము నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని డీఈవో తహేరా సుల్తానా ఉద్బోధన చేశారు. గురువారం గన్నవరం మండలం గొల్లనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న అదనపు బోధనా తరగతుల తీరును పర్యవేక్షించి సంతప్తిని వ్యక్తం చేశారు . ఆజాదీకా అమత మహోత్సవ్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పాఠశాల విద్యార్థి బాలస్వామికి పంపిన పంచ సూత్ర లేఖను అందించడంతోపాటు భవిష్యత్తులో ఉపాధ్యాయురాలి కావాలన్న ఆరవ తరగతి విద్యార్థిని చుండూరు సౌమ్య ను అభినందించి ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. అంగలూరు డైట్ కళాశాల ఉపన్యాసకులు పి.లలిత మోహన్ విద్యార్థుల ప్రగతిని అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి-గుడివాడ : ఇటివల ఎన్టీఆర్ జిల్లా మైలవరం జరిగిన ఉమ్మడి కృష్ణజిల్లా అండర్-18 జూనియర్ బాలబాలికల ఖో-ఖో జట్ల ఎంపికలో ఎస్‌పిఎస్ విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపిక అవ్వడం అభినందనీయమని ఖో-ఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మడక ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌పిఎస్ పాఠశాలలో జిల్లా జట్లుకు ఎంపికైన తిమోతి, అసిఫ్, దుర్గాప్రసాద్, రాకేష్, మహేష్, దిలిఫ్‌లను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడక ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 22 వరకు చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగే అండర్ 18 జూనియర్ ఖో-ఖో 42వ జూనియర్ ఖో-ఖో రాష్ట్ర స్థాయి పోటీలలో రాష్ట్ర జట్టుకు ఎస్‌పిఎస్ విద్యార్థులు ఎంపిక్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారిణి ఐ.పద్మారాణి, పాఠశాల విద్యకమిటీ చైర్మన్ గుడివాడ సుమిత్రకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రామకృష్ణకు పలువురు పరామర్శ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక 29వ వార్డు బేతవోలుకి చెందిన మాజీ కౌన్సిలర్ శొంఠి రామకృష్ణ మాతృమూర్తి శొంఠి సరస్వతి ఇటీవల మృతి చెందడంతో గురువారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు పరామర్శించారు. మాజీ కౌన్సిలర్లు దిట్యాల రాంబాబు, వసంతవాడ దుర్గారావు, నాయకలు గోవాడ శివా, షేక్ జానీషరీఫ్, పొలాసి ఉమా, రెడ్డి షణ్ముకం, అర్నేపల్లి పాండు పాల్గొన్నారు.

ఉయ్యూరులో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూ రు ప్రభుత్వ వైద్య శాలలో కాన్పులు చేయ కుండా విజయ వాడ ప్రభుత్వ వైద్య శాలకు పంపి స్తున్నారని మహి ళలు ఎమ్మెల్యే కేపీ సారథికి ఫిర్యాదు చేశారు. గడప గడ పకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురు వారం ఉయ్యూరు నగర పంచా యతీ 11వ వార్డులో ఎమ్మెల్యే, నగం పంచాయతీ చైర్మన్ వి.సత్య నారాయణ పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాన్పు కోసం మహిళలను వైద్యశాలకు తీసుకువెళితే ఇక్కడ చేయలేము, కాన్పుకు అవసరమైన వసతులు లేవని విజయవాడ పంపిస్తున్నారని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో డీసీహెచ్ ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. గడప గడపకు తిరుగుతుంటే ప్రజలు వైద్యశాలపై ఫిర్యాదు చేస్తున్నారని పరిస్థితి చక్కదిద్దాలని సూచించారు.

అధికారులతో మాట్లాడుతున్న పార్థసారధి

పాడి రైతు సంక్షేమమే లక్ష్యం: చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : పాడిరైతు ఆర్థికాభివద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ కషి చేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. హనుమాన్ జంక్షన్ కస్టర్డ్ పరిధిలోని రమణక్కపేట, అక్కిరెడ్డిగుడెం లో బుధవారం నిర్వహించిన 'పాడిరైతు సంక్షేమమే మన మతం- అలుపెరుగని సేవ మన అభిమతం' అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలసేకరణ, వెన్నశాతం తదితర విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సొసైటీ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, పాడిరైతులతో సమావేశం నిర్వహించారు. దేశంలోనే అత్యధిక పాలసేకరణ ధర చెల్లించడంతో పాటు మేలుజాతి పశువుల కొనుగోలుకు సహకార మందిస్తూ దాణా, పచ్చగడ్డి విత్తనాలు, మందులు సబ్సిడీపై అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవాసాం ధ్రుల సహకారంతో యువతకు లబ్ధి చేకూరేలా సాంకేతిక సహకారంతో కూడిన మినీ డెయిరీ పథకాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.అనంతరం చైర్మన్ చలసాని సొసైటీ అధ్యక్షులు అధ్యక్షతనలో 264 పాడి రైతులకు బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా బోర్డు డైరెక్టర్ ఎస్. వెంకట శివ జ్యోతి, మేనేజర్ కిలారు కిరణ్, సంఘ అధ్యక్షులు బి.లీలా కోటేశ్వరరావు , ఎం.పద్మ పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ చేస్తున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు

నాదెండ్లను కలిసిన రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జనసేనపార్టీ పిసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ గురువారం మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్య క్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జన సైనికులకు మనోహర్ అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. పార్టీ తీసుకున్న నిర్ణ యాలను జన సైని కులకు చేరవేస్తూ జన సేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారని వారి నాయక త్వంలో పనిచేయడం మా అందరికీ గర్వకారణం అన్నారు.

ఉషారామలో 'స్వచ్ఛత నడక '

ప్రజాశక్తి-గన్నవరం : తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు గురువారం ఫిట్ ఇండియా స్వచ్ఛత నడక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల నుండి పొట్టిపాడు గ్రామం లో వీధి వీధిలో స్వచ్ఛత నడకను కొనసాగించారు. దాదాపు 6 కిలోమీటర్లు దూరం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, మాట్లాడుతూ నడక అనేది దినచర్యలో ఒక భాగం కావాలన్నారు. శారీరక దారుడి యానికి మానసిక వికాసానికి నడక దోహదపడుతుందన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి హరిబాబు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం' రద్దు

ప్రజాశక్తి-చల్లపల్లి : అనివార్య కారణాలవల్ల శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం రద్దు అయినట్లు చల్లపల్లి తాసిల్దార్ కే గోపాలకష్ణ గురువారం తెలిపారు.కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు షెడ్యూలులో అత్యవసర మార్పులు వచ్చిన కారణంగా జగనన్నకు చెబుదాం వాయిదా వేసినట్లు తెలిపారు.

గ్రంథ పాలకులతో 'ఠాగూర్'లో సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణాజిల్లా గ్రంథాల సంస్థ ఆధ్వర్యాన జిల్లాలోని బిడిసిలు నిర్వహిస్తున్న వివిధ శాఖా గ్రంథాలయాల గ్రంథ పాలకులతో గురువారం పుస్తక పంపిణీ కేంద్ర సమీక్షా సమావేశం జరిగింది. నగరంలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడిసిల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అలాగే జిల్లాలోని కొన్ని బిడిసిలు సక్రమంగా నిర్వహించడంలేదన్న విషయం తమ దష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి బిడిసిలపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రంథ పాలకులంతా వీటి నిర్వహణను ప్రతినెలా పరిశీలించాలన్నారు. ఉదయం 8 నుండి 11 గంటల వరకు సక్రమంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు. అయితే ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది.

'తూర్పు'లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 2వ డివిజన్ లోని దేవినేని నగర్ వద్ద రూ.38 లక్షల నిర్మించనున్న మెట్ల మార్గానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అధిక భాగం ఉన్న కొండప్రాంత అభివద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అవినాష్ మాట్లాడుతూ గతంలో మునుపెన్నడూ లేనివిధంగా కొండంచున ఉన్న ఇళ్ల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొ రేటర్ అంబడి వ్రూడి నిర్మలా కుమారి పాల్గొన్నారు.

సమన్వయంతో దసరా ఉత్సవాల ఏర్పాట్లు

జెసి డాక్టర్ పి.సంపత్‌కుమార్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాలలో సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లపై ఆయన నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జెసి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ వరకు జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాది మంది దుర్గమ్మ దర్శనానికి తరలిరానున్నారన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఏడాది నిర్వహించిన దసరా ఉత్సవాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత సమర్థవంతంగా ఏర్పాట్లను చేయాలన్నారు. కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి నుండి క్యూ లైన్‌లు, భవానీపురం నుండి వచ్చే భక్తులకు కుమ్మరిపాలెం సెంటర్ నుండి కొండపైకి ఏర్పాటు చేసిన క్యూ లైన్‌లలో నిరంతరం తాగునీరు సరఫరా చేసేలా మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన 30 లక్షల వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్యూలైన్‌లలో వేచి ఉండే వారికి, చిన్నారులకు బిస్కెట్లు, పాలను అందించేలా స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. గంట నుండి గంటన్నరలోపు దర్శనం పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటే రద్దీని నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. లడ్డు ప్రసాదం కౌంటర్ల వద్ద తగినంత మంది సిబ్బందిని నియమించాలన్నారు. పుణ్య స్నానాలను అంచరించేందుకు సీతమ్మవారి పాదాలు, దోభి ఘాట్, పున్నమి ఘాట్, భవానీ ఘాట్, దుర్గా ఘాట్ జల్లు స్నాన ఘాట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్నాన ఘాట్ల వద్ద తగినంత మంది పారిశుధ్య కార్మికులను నియమించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కొండపైన, దిగువున, ఘాట్ల వద్ద వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 15 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన అత్యవసర చికిత్సకు పరికరాలను, మందులను సిద్ధంగా ఉంచాలని వైద్య అధికారులను జెసి ఆదేశించారు. ఈసమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ జి.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ జె.సునీత, డిఎస్‌వో మోహన్‌బాబు, మార్క్‌ఫెడ్ డియం నాగమల్లిక, ఎల్‌డియం కె. ప్రియాంక, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ రమ, తహశీల్దారులు మాధురి, కాళీలక్ష్మి, జాహ్నవి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో పారిశుధ్యంపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం దసరా ఉత్సవాల్లో పారిశుధ్య నిర్వహణపై తన ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులను 3 షిఫ్ట్ లలో 24 గంటలు అందుబాటులో ఉంచాలని, మరుగుదొడ్లు, ఆలయల పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూ లైన్‌లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సిబ్బందికి సకాలంలో భోజన ప్యాకెట్‌లు అందించాలని, సందర్శకులకు తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. సీతమ్మవారి పాదాలు, శనీశ్వర స్వామి ఆలయం, భవానిపురం పున్నమిఘాట్ పలు స్నానఘాట్లు, కెనాల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఇతర అధికారులతో సమన్వయం చేసకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.విసత్యవతి, అదనపు కమిషనర్(జనరల్) శకుంతల, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యు) వెంకటలక్ష్మి సిటి ప్లానర్ జీ.వి.జీ.ఎస్.వి ప్రసాద్, జోనల్ కమిషనర్ 1 డా.రవిచంద్, ఎస్.ఇ. డి.నరసింహ మూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ టి .శ్రీనివాస్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

'సెంట్రల్' సమస్యలపై విఎంసి కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సెంట్రల్ ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు వర్ధన్ గురువారం నియోజకవర్గంలోని సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ దినకర్ మాట్లాడుతూ వాంబేకాలనీ 3,372, న్యూరాజరాజేశ్వరీ పేట 2,939, పాయకపురం, ఊర్మిళనగర్, కె.ఎల్.రావునగర్ 898 మొత్తం 7,209 ఇళ్లను ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లలో ఇప్పటివరకు 1773 రిజిస్ట్రేషన్లు కాగా, రిజిస్ట్రేషన్లు కానివి 2269 ఉన్నాయన్నారు. మిగిలినవి 3167 ప్లాట్లలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే జే.ఎన్.ఎన్.యూ.ఆర్.ఎం. పథకం కింద నిర్మిస్తున్న 15,756 గహాలకు ఇప్పటివరకు 6963 గహాలు పూర్తికాగా, వాటిలో 5000 గహాలను కేటాయించామని, మిగిలిన 8793 గహాలు నిర్మాణంలో ఉన్నాయని అధికారులు తెలిపారు. కాల్వగట్లపై ఇరిగేషన్ స్థలాల సమస్యను పరిష్కరించాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో అధ్వానంగా ఉన్న రోడ్ల గురించి ఎంఎల్‌ఏ విష్ణు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డ్రెయిన్లు, తాగు నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి పలు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

జర్నలిస్టుల పిల్లలకు విద్య ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ఆవిష్కరణలో టి.విజయ్‌కుమార్‌రెడ్డి, డిల్లీరావు, సంపత్‌కుమార్, జెడిలు పి.కిరణ్‌కుమార్, టి.కస్తూరిబాయి, సురేంద్రనాథ్, మోహనరావు

ప్రజల చెంతకు సంక్షేమ పథకాల చేరువలో మీడియా పాత్ర కీలకం

మీడియా సహకారం ఎంతో అవసరమన్నారు. నగరంలోని గోపాలరెడ్డి రోడ్డు స్టేట్ గెస్ట్‌హౌస్ ఆవరణంలో గల జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్, మీడియా హాల్‌ను గురువారం ఐఅండ్‌పిఆర్ కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డితోపాటు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలోనూ లేనివిధంగా ఎన్‌టిఆర్ జిల్లాలో సమాచార శాఖకు మౌలిక సదుపాయాలు, వనరులను సమకూర్చడంలో కలెక్టర్ డిల్లీరావు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. మీడియా ప్రతినిధులకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. మీడియా ప్రతినిధుల పిల్లల విద్యా బోధనకు చెల్లించే రుసుములో 50 శాతం ఫీజు రాయితీని కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఇటు ప్రభుత్వానికీ, అటు ప్రజలకూ మధ్య సమాచార శాఖ వారధిగా పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్‌కుమార్, టి.కస్తూరిబాయి, డిఐపిఆర్‌వో యు.సురేంద్రనాథ్, డిపిఆర్ఒ ఎస్.వి.మోహన్‌రావు, డ్వామా పీడీ జె.సునీత, డిపిఒ జయచంద్రగాంధీ, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ అధికారిణి బి.సుమిత్రా దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ జె.సుమన్, సమాచార శాఖ ఉద్యోగులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీటి ఎద్దడి

చేస్తున్నారు. 4,315 క్యూసెక్కుల్లో బ్యారేజీ వద్ద అవసరాలు, నిల్వపోను 3,800 క్యూసెక్కుల నీటిని తూర్పు డెల్టాలోని ప్రధాన కాల్వలకు విడుదల చేస్తున్నారు. డెల్టాలో ఖరీఫ్ వరికి నవంబర్ చివరి వరకు నీటి సరఫరా అవసరం ఉంటుంది. అయితే నవంబర్ 10 వరకు మాత్రమే గోదావరిలో నీటి లభ్యత ఉంటుంది. అప్పటి వరకే పట్టిసీమ ద్వారా నీటిని తోడుకునే అవకాశం ఉంది. పులిచింతల ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటినే నవంబర్ నెలాఖరు వరకు ఉపయోగించాలి. వర్షాలు కురవకుంటే నీటి సమస్య మరింత తీవ్రమవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నీరు లేక నాట్లు వేయలేదు

విజ్జినేని నాగేశ్వరరావు, రైతు, హంసలదీవి, కోడూరు మండలం

హంసలదీవి రెవెన్యూ గ్రామంలో మూడున్నర ఎకరాల పొలం ఉంది. వేల రూపాయలు ఖర్చు పెట్టి వరి నారు పెంచాను. నీరు లేక నాట్లు వేయలేదు. కోడూరు మండలంలోని మూడు గ్రామాల్లో 2 వేల ఎకరాల్లో నాట్లు పడలేదు. శివారు ప్రాంతాలకు నీరందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

టిజెహెచ్.ప్రసాద్‌బాబు, ఇరిగేషన్ ఎస్ఇ, విజయవాడ

ఎగువన ఉన్న శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో నీరు లేదు. నవంబర్ 10 వరకు మాత్రమే పట్టిసీమ నీరు వస్తుంది. పులించింతలలోనూ 23 టిఎంసిల నీరే నిల్వ ఉంది. ఈ లెక్కలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలను నష్టపోకుండా నవంబరు నెలాఖరు వరకు నీటిని అందించడానికి ప్రణాళికలు రూపొందించాం. పంట పొలాలకు నీరు పెట్టే సమయంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా ఉపయోగించాలి.

తొలగించిన పంచాయతీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామ పంచాయతీలో విధుల నుంచి తొలగించిన 8 మంది మహిళా కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని ఎపి గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, రూరల్ మండల నాయకులు ఎం.ఆంజనేయులు డిమాండ్ చేశారు. అంబాపురం గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న ధర్నా శిబిరం వద్దకు గురువారం వారు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఐదు నుండి 15 ఏళ్లుగా మహిళా కార్మికులు పని చేస్తున్నారని, ఆకస్మికంగా అక్టోబర్ 1వ తేదీ నుండి వారిని అక్రమంగా విధులు నుండి తొలగించారని విమర్శించారు. ఈ చర్య సరికాదన్నారు. మూడు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకుని వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ద్వారతి, శారద, నల్లూరి ఆరోగ్యం పాల్గొన్నారు.

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No 328/2020 in OS No 42/2019

Between :

అప్పన నరసింహారావు ... పిటిషనర్ /వాది

మరియు

1.సింగంశెట్టి బ్రహ్మయ్య (Died)
2.సింగంశెట్టి సులోచన (Pro.D2)
3.సింగంశెట్టి ప్రసాదు (Pro.D3)
4.గుండు ప్రియాంక (Pro D4)
5.పసుపులేటి ప్రసన్న (Pro D5) ... రెస్పాండెంట్స్

Proposed D3 :- సింగంశెట్టి ప్రసాదు తండ్రి లేటు బ్రహ్మయ్య R/o H. No.10-99, హనుమాన్ పేట కంచికచర్ల గ్రామం , మండలం ఎన్టీఆర్ జిల్లా.

Proposed D4 :- గుండు ప్రియాంక, W/o లక్ష్మణ్ కుమార్, గృహిణి, R/o బ్రాహ్మణ వీధి, సత్యనారాయణ పురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

Proposed D5 :-పసుపులేటి ప్రసన్న, W/o సుధీర్ D/o సింగంశెట్టి బ్రహ్మయ్య, గృహిణి, R/o చేపల మార్కెట్, పంజా సెంటర్, వన్‌టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది మీద ప్రోనోట్ దావా దాఖలు చేసి యున్నారు. దావా విచారణలో ఉండగా, ప్రతివాది ఇంటస్టేటుగా మరణించినందున, వారి వారసులు అయిన రెస్పాండెంట్స్ 2 to 5 వారులు దావాలో చేర్చుటకు వాది L.R. పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు L.R. పిటిషన్ నెం.IA No. 328 /2020. సదరు పిటిషన్ లో వారి వారసులైన 3 to 5 రెస్పాండెంట్స్‌కు శ్రీకోర్టు వారి నుంచి నోటీసులు నిమిత్తము ఎన్నిమార్లు బేటాలు కట్టినన్ను సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై కోర్టులో 17-10-2023 వ తేదీన ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు ఎదుట స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలియజేయుగలరనియు, లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 17.10.2023

సమయం: గం.10.30 ని.లకు

ఇట్లు
భండారు శుభాకరరావు, న్యాయవాది
నందిగామ. ఎన్టీఆర్ జిల్లా.

నేడు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజాబ్యాలెట్

బందరులో మాట్లాడుతున్న నాయకులు



గుడివాడలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై విద్యుత్ ఛార్జీల పెంపుదాల పేరుతో ప్రజలకు షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నాయని సిపిఐ, సిపిఎం నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుదాలకు వ్యతిరేకంగా గురువారం సీపీఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కరెంట్ చార్జీల పెంపుదల పేరుతో రూ.1400 కోట్లు ప్రజలపై భారం వేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో 25 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీలు పేరుతో ప్రజలపై భారం మోపిందని, సర్ చార్జి ల పేరుతో ప్రజలపై వేసే భారాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన, మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6వేల కోట్ల రూపాయలు భారం వేసిందన్నారు. ఈనెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకి మరలా యూనిటీకి 20 పైసలు చొప్పున, 2021 లో వాడుకున్న విద్యుత్ కి 20 పైసలు చొప్పున, 2023 ఏప్రిల్ లో ఉపయోగించిన కరెంటుకి 40 పైసలు చొప్పున మొత్తం యూనిట్‌కి 80 పైసలు చొప్పున జనంపై భారం వేస్తుం దని ఈ భారాలని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు కోనేరు సెంటర్లో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్)వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడివాడ : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 4 సంవత్సరాలలో సర్‌చార్జిల పేరుతో 25 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీలు పేరుతో ప్రజలపై బండ మోపిందని వామపక్షాల నాయకులు చింతలూరి సత్యనారాయణ, ఆర్‌సిపి రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక సిపియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 13 తేది శుక్రవారం స్థానిక పోస్టు అఫీస్ వద్ద వామపక్షాల అధ్వర్యంలో ప్రజా బ్యెలెట్ నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కొండ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మొవ్వ: వినియోగదారులకు పెనుభారంగా మారిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపియం, సిపిఐ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాబ్యాలెట్‌ను విజయవంతం చేయాలని సిపిఎం, సిపిఐ పార్టీల మొవ్వ మండల బాధ్యులు శీలం నారాయణరావు, చెరకు శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటల నుండి ప్రధాన వాణిజ్యకేంద్రమైన కూచిపూడి సెంటర్‌లో ప్రజాబ్యాలెట్ నిర్వహించటం ద్వారా ప్రజాభిప్రయాన్ని తేటతెల్లం చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, విద్యుత్ ఛార్జీ పెంపుదలను ప్రజా బ్యాలెట్ ద్వారా ప్రతి ఘటించాలని వామపక్షనేతలు శీలం నారాయణరావు, చెరకు శ్రీనివాసరావులు కోరారు.

రోడ్డును చదునుచేస్తున్న దృశ్యం

ఆర్అండ్‌బి రహదారికి మోక్షం

ప్రజాశక్తి-మొవ్వ : ఈనెల 15వ తారీకు ఆదివారం కష్ణాజిల్లా కూచిపూడి లో నిర్వహించే నాలుగవ ప్రపంచ కూచిపూడి నాట్యోత్సవం వేడుకలకు రాష్ట్ర సాంస్కతిక పర్యావరణ శాఖ మంత్రి ఆర్కే రోజా, గహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ పాల్గొంటున్న నేపధ్యంలో గురువారం కళాపీఠం వద్ద ఆర్ అండ్ బి రహదారికి కూసింత మోక్షం లభించింది. మండల స్థాయిఅధికారుల ఆదేశాలతో కూచిపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి ఇస్లావత్.భవాని పర్యవేక్షణలో సిబ్బంది బార్లపూడి రోడ్ లో గల రామాలయం ప్రాంతం నుంచి కళా పీఠం రోడ్డు వరకు జెసిబి సహకారంతో మట్టి తొలగించారు.అలాగే శివాలయం వద్ద గల వెంపటి చినసత్యం ఇంటి వద్ద దేవాలయం వద్ద రహదారులకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పచ్చి గడ్డితోపాటు చెత్తాచెదారాలను పారిశుధ్య కార్మికులతో తొలగించి శుభ్రపరిచారు. మండల తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ కళాపీఠం ప్రాంగణంలోని ఆరుబయట రంగస్థలవేదికను అందంగా తీర్చిదిద్దడానికి సంబంధిత వత్తిదారులతో సమావేశం నిర్వహించారు. అలాగే మండల సర్వేయర్ ఏ కిషోర్, రీ సర్వే డిప్యూటీ కే. శ్రీనివాసరావు, సచివాలయ సర్వే యర్లతో కలిసి ప్రాంగణంలో కొనసాగించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

మేకవానిపాలెంలో ఘనంగా గృహోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం వైయస్సార్ జగనన్న ఆదర్శ కాలనీ మేకవాని పాలెంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా 116 గహ నిర్మాణాలు పూర్తయిన సందర్భంగా గహెూత్సవ కార్యక్రమంను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోటలో పేద అక్క చెల్లెమ్మలకు లాంచనంగా ఇళ్ల పట్టాలను అందజేయగా, కష్ణా జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం మచిలీపట్నం నియోజక వర్గంలో మేకవానిపాలెంలో జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, వైఎస్ఆర్సిపి యూత్ జోన్ ఇంచార్జ్ పేర్ని కష్ణమూర్తి (కిట్టు) తదితరులు వైయస్సార్ జగనన్న కాలనీలో పలు గహాలను పరిశీలించి నిర్మాణ తీరును పరీక్షించారు. కాలనీలో ఈ సందర్భంగా తాగునీటి కుళాయిలు ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ కష్ణా జిల్లాలో 89,279 గహ

నిర్మాణాలు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 32,806 పైగా ఇళ్ళను నిర్మించడం జరిగిందన్నారు. మిగిలినవి వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్ నాయుడు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, హౌసింగ్ పీడీ జీవీ సూర్యనారాయణ, యువ నాయకులు పేర్ని కష్ణమూర్తి (కిట్టు), మచిలీపట్నం మండల సర్పంచులు, నగరపాలక సంస్థ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో మెరిట్ అభ్యర్థుల జాబితా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కష్ణాజిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు నందు ఖాళీగా ఉన్న ఐ ఈ ఆర్ పి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అందరి తాత్కాలిక మెరిట్ లిస్ట్ నందు మీ ఎలిజిబిలిటీ స్టేటస్ ను ఈ వెబ్సైట్ https://apke.apcfss.in నందు చెక్ చేసుకోగ లరని సమగ్ర శిక్ష కష్ణ జిల్లా ఎపిసి ఎం .ఫణి ధూర్జటి తెలిపారు. ఈ జాబితా కి సంబంధించిన ఎలాంటి అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉన్నయెడల సంబంధిత నిరూపిత ధ్రువపత్రాలతో సమగ్ర శిక్ష కార్యాలయం మచిలీపట్నంలో మీ అభ్యంతరాలు లేదా ఫిర్యాదులను నేటి సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలన్నారు. ఆర్‌సిఐకి, సంబంధించిన ఎక్నాలజి మెంట్ సమర్పిం చిన సదరు అభ్యర్థులు ఆర్ సి ఐ నిర్దేశించిన సి ఆర్ ఈ 100 పాయింట్స్ (రెన్యువల్ కొరకు అప్లై చేసిన వారు) సాధించినటువంటి నిరూపిత ధ్రువ పత్రాలను తప్పని సరిగా సమర్పించవలెనన్నారు. 13 – సాయంత్రం 5 గంటల తర్వాత ఎటువంటి అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు స్వీకరించబడవన్నారు.

మంచినీటి ట్యాంక్‌లను అందుబాట్లోకి తేవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామంలో నడిబొడ్డున ఉన్నటువంటి రక్షిత మంచినీటి చెరువు ఫిల్టర్ బెడ్స్ ఓవర్ హెడ్ ట్యాంక్ రూ కోటి 37 లక్షలతో 17 సంవత్సరాల క్రితం నిర్మించిన అది నేటికీ నిరుపయోగంగా ఉందని తక్షణమే దానిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు డిమాండ్ చేశారు. గురువారం మంచినీటి పథకం చెరువును ఓవర్ హెడ్ ట్యాంకులను జనసేన బందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు 2006లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారని నిర్మాణం జరిగి ఇప్పటికీ 17 సంవత్సరాలు నిండినప్పటికీ ఒక్క ఏడాది కూడా మంచినీటి సరఫరా చేయలేకపోయారన్నారు. నాటి నుంచి నేటి వరకు అవనిగడ్డలో బోర్లపై ఆధారపడి మంచినీళ్ల సరఫరా చేస్తున్నారు తప్ప నాణ్యతతో కూడిన ఫిల్టర్ వాటర్ మాత్రం ప్రజలకు అందించలేక పోతున్నా రన్నారు. కోటిన్నర రూపాయల ఖర్చు హెూదాగా జరిగితే ఆ తప్పు ఎవరిది అని ఏ అధికారులు దానికి బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే అవనిగడ్డ భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ శాతం పెరిగిపోయి హైపిటైటాస్ బి సి వంటి ప్రాణాంతకమైన కిడ్నీ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా గుర్రపు చెరువు లోతు తవ్వించి చుట్టూ కాంక్రీట్ పోల్స్ వేసి ఫెన్సింగ్ నిర్మాణం లోపభూయిష్టంగా చేయడం వల్ల ఫెన్సింగ్ తెగిపోయి ఇప్పటికే ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఈ

రక్షత మంచినీటి పథకాన్ని పరిశీలిస్తున్న జనసేన నాయకులు

మంచినీటి పథకాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి ఫిల్టర్ బెడ్ వ్యవస్థ మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు, రాజనాల సుబ్రహ్మణ్యం, మతి సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

సాగునీటి కొరతతో ఇక్కట్లు : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : సానీటి కొరతతో రైతాంగం కష్టాలు పాలవుతుంటే జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. సాగునీటి సమస్యపై గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకవైపు ఎండలు తీవ్రమవటం మరోవైపు కేఈ బి కెనాల్లో 700 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల చేయడంతో అరాకొరగా వస్తున్న నీళ్ల తాలూకా రైతులు ఇబ్బందులు పడుతుంటే అవనిగడ్డ శాసనసభ్యునికి మాత్రం పట్టకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. పట్టిసీమ నీరు విడుదల చేసిన ఎగువ ప్రాంతాల వారు అక్రమంగా వాడుకుంటుంటే ప్రభుత్వం చర్యలు చేపట్టి డెల్టాకు నీళు తీసుకురావడంలో విఫలమైందని బుద్ధ ప్రసాద్ విమర్శించారు. రెండు రోజుల్లో నీటి విడుదల పెంచకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగవలసి ఉంటుందని బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు. టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణ రూపొందించి రైతులకు అండగా నిలుస్తామని తెలిపారు. దివిసీమ రైతాంగానికి సరిపడా నీరు తీసుకురావడంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పూర్తిగా విఫలమయ్యారు అన్నారు. స్థానిక పరిస్థితులు ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి నీరు విడుదల చేయించలేకపోయారని బుద్ధ ప్రసాద్ విమర్శించారు.

రైతులను నిర్లక్ష్యం చేయడం తగదు

ప్రజాశక్తి-గన్నవరం : రైతు, కౌలు రైతు బాగుంటేనే దేశం బాగుంతుందని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.వి లక్ష్మణస్వామి అన్నారు. జాతీయ కవులు రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ మానవాళికి పంట పండించే రైతే ఆధారమని అలాంటి రైతులను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైతు అయితే మన కోసం త్యాగమే చేస్తున్నాడనీ పేర్కొన్నారు. రైతు మట్టిలో పనిచేస్తేనే మన ఐదు వేళ్ళు నోటిలోకి వెళ్తున్నాయని చెప్పారు. అందువల్ల రైతు, కౌలురైతు సోదరులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటికీ పకతి మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు, కౌలురైతులు అధిక సంఖ్యలో వున్నారన్నారు. అటువంటి వారు గన్నవరం నియోజక వర్గంలో పోలవరం కాలువ ఉన్నా గ్రామాలలో అంతా మెట్టప్రాంతం వర్షం మీదే అదార పడవలసిన పరిస్థితి ఉందన్నారు. ఇందులో ఎక్కువ భాగం కరెంట్ మోటార్ లేనిదే వ్యవసాయం చేయటం కష్టంగా మారిందన్నారు. పోలవరం వద్ద మోటర్లు పర్మినెంట్ గా ఏర్పాటు చేయడంతో పాటు ఎత్తిపోతల ఏర్పాటు చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు తాగునీరు అందించాలని కోరారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తేనే ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందన్నారు. అయితే రైతులు పోరుబాటను విడువకూడదని గుర్తు చేశారు.

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే అక్టోబర్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల ఆహ్వాన పత్రికలను వైపిపి పట్టణాఅధ్యక్షులు గొర్ల శ్రీను ఆవిష్కరించారు. గురువారం స్థానిక దేవస్థానంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ ఉదయం 6 గంటల 45 నిమిషాలకు శరన్నవరాత్రి మహెూత్సవాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. 9 రోజులపాటు విశేష అలంకరణలో అమ్మవారికి జరిగే పూజా కార్యక్రమాలలో భక్తుల oదరూ పాల్గొని శరన్నవరాత్రి వేడుకలను విజయవంతం చేసి అమ్మ వారి కపకు పాత్రులు కావాలని కోరారు. అలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు చంద్రాల హరిరాంబాబు, ఆలయ అభివద్ధి కమిటీ సభ్యు లు జోగా సూర్యప్రకాశరావు, రాజనాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ చల్లపల్లి మండలంలో గురువారం పర్యటించి పలువురిని పరామ ర్శించారు. రామానగరంకు చెందిన ఏఎస్ఐ మండవ శ్రీనివాసరావు మాతమూర్తి నాగేంద్రమ్మ కన్నుమూయగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎస్‌బీ ఐ పరమేశ్వరరాజు తల్లి అచ్యుత రామా యమ్మ మతిచెందటంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్లిం పెద్దలు ఖుద్దూస్ సోదరుడు బాబ్జీ మతిచెందటంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు.చల్లపల్లి నారాయణరావు నగర్లో చింతల నాంచారమ్మ చనిపోగా కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. కోనేరు సాంబశివరావు కన్నుమూయగా సంతాప కార్యక్ర మంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

15 నుంచి చిట్టినగర్‌లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఈ నెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు చిట్టినగర్‌లో గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ చెప్పారు. గురువారం చిట్టినగర్‌లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం దేవస్థానం ప్రాంగణంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పోట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకటరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంతేశ్వరుడు, పనుకు రమ, తమ్మిన సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

దసరా ఏర్పాట్లను పరిశీలించిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 15వ తేదీ నుండి విజయవాడలో ప్రారంభమయ్యే దుర్గగుడి ఉత్సవాలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఇతర అధికారులతో కలిసి అమ్మవారి టెంపుల్, దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్, సీతమ్మ వారిపాధాలు ఘాట్, స్వాతి సెంటర్, భవానిఘాట్, కుమ్మరిపాలెం సెంటర్, పరిసర ప్రాంతాలను, క్యూ లైన్ల ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం దుర్గా ఘాట్ వద్ద భక్తులను ఆపి వారికి కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ లను గురించి వారివద్ద నుండి సలహాలను సేకరించడం జరిగింది. ట్రాఫిక్ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించడం జరిగింది.

వాటర్ ఫిష్ టన్నెల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగర వాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు భవానిపురం లో ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పోను గురువారం సాయంత్రం 41 డివిజన్ కార్పొరేటర్ ఎం.డి. ఇర్ఫాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ సందర్శకులకు ఆహ్లాదాన్నిచ్చేలా అండర్ టన్నెల్ వాటర్‌లో రకరకాల చేపలు వున్నాయని, ఈ చేపలు కనువిందు చేస్తున్నాయని, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరిని ఈ ఎస్ ఎస్ అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పో అలరిస్తుందని చెప్పారు. నిర్వాహకులు జీ.కార్తిక్ మాట్లాడుతూ టన్నెల్‌లో రెండు వేల రకాల చేపలు ఎక్స్పో కే ప్రత్యేక ఆకర్షణగా నిలువడంతో పాటు చూపు తిప్పుకోకుండా చేస్తుంటాయని తెలియజేశారు. అంతే కాకుండా జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎక్స్పోలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బి.నారాయణ, అడపా ప్రభాకర్, మేనేజర్ సత్య పాల్గొన్నారు.

కాల్వకట్ట, కొండ ప్రాంత ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలి

ప్రజాపోరుబాట పాదయాత్రలో బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర పరిధిలోని బుడమేరు, ఏలూరు, ఇతర కాలువ కట్టలు, కొండ ప్రాంతాలపై నివాసం ఉంటున్న పేదల ఇళ్లకు పన్నులు వేసి, పట్టాలతో కూడిన రిజిస్ట్రేషన్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. 30వ డివిజన్ దేవినగర్ ప్రాంతం బుడమేరు మధ్యకట్ట, 57వ డివిజన్ ఆర్‌ఆర్‌పేట తదితర ప్రాంతాల్లో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ ప్రజా పోరుబాట పాదయాత్ర గురువారం నిర్వహించారు. కూలీనాలీ చేసుకొని బతుకుతున్న తమ నుంచి కూడా చెత్త పన్ను పేరుతో రూ.30 వసూలు చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే పింఛన్ రాదని భయపెడుతున్నారని బుడమేరు మధ్య కట్ట వాసులు తెలిపారు. గతంలో రూ.450 వచ్చే విద్యుత్ బిల్లు ప్రస్తుతం రూ.1150 విద్యుత్ బిల్లు వస్తుందని, వంద గజాల స్థలం ఉందని చేయూత పథకం నిలుపుదల చేశారని పలువురు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విజయవాడలో కాలువ కట్టల మీద, బుడమేరు కట్ట పైన, కొండలపైన లక్షలాది మంది పేదలు బతుకుతున్నారని, వీరందరికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వటానికి వచ్చిన అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. కార్పొరేటర్లకు, వైసిపి నేతలకు వేలాది ఎకరాలు కట్టబెట్టడానికి సంతకాలు చేసే సిఎం పేదల ఇళ్లకు పన్నులు వేయడానికి అడ్డమేమి వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్, కేంద్రంలో మోడీ పేదలను నట్టేలా ముంచుతున్నారని విమర్శించారు. దశాబ్దాల తరబడి కాలువ కట్టలపై నివాసం ఉంటున్న వారిని వేరేచోటుకు తరలించేందుకు ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పోరాడుతుందని, అందుకే ప్రజా పోరుబాట పాదయాత్ర నిర్వహిస్తుందని, ఇంకా భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కాజా సరోజ, టి.ప్రవీణ్, కె.దుర్గారావు, నాయకులు వై.సుబ్బారావు, ఎస్‌కె పీరుసాహెబ్, చింతల శ్రీను, ఝాన్సీ, పి.కృష్ణమూర్తి, పి.వెంకట్ రెడ్డి, పి.సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సిపిఎం నాయకులకు వినతిపత్రం ఇస్తున్న మహిళలు

మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె వాక్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని మ్యాక్సీవిజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఐజిఎంసి స్టేడియం వద్ద 2కె వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణ ఐ బ్యాంక్ ఫౌండర్ చైర్మన్ దారా కరుణశ్రీ మాట్లాడుతూ దృష్టి సంబంధమైన సమస్యలు, వాటిని శాశ్వతంగా నివారించేందుకు 1981వ సంవత్సరంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మ్యాక్సీవిజన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ ఎ రామకృష్ణ మాట్లాడుతూ కంప్యూటర్ ఎక్కువగా వినియోగించేవారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం ప్రదీప్ కుమార్, ఏజీఎం రవిబాబు, ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్, మార్కెటింగ్ క్లస్టర్ మేనేజర్ కోటేశ్వరరావు, మార్కెటింగ్ మేనేజర్ భీమయ్య పాల్గొన్నారు.

అమెజాన్‌లో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా లక్షకుపైగా ఉద్యోగ అవకాకశాలను కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి రాజశేఖర్ తెలిపారు. నగరంలోని అమెజాన్ సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ నిర్వహించే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో ఎక్కువ మంది ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొత్త ఉద్యోగులు తమ విధులలో భాగతంగా పిక్, ప్యాక్, షిప్పింగ్, వినియోగదారుల ఆర్డర్‌లను సురక్షితంగా బట్వాడా చేయాల్సిఉంటుందని తెలిపారు. కొత్త నియామకాలలో కస్టమర్ సర్వీస్ అసోసియేట్‌లు కూడా ఉన్నారని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సేవలను వినియోగదారులకు అందించనున్నట్లు తెలిపారు.

కోస్తా కాఫీ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వాణిజ్య పానీయాల వర్గాలలో ప్రముఖ కాఫీ బ్రాండ్ కోస్టా కాఫీ స్టోర్‌ను విజయవాడలో ప్రారంభించినట్లు బ్రాండ్ మేనేజర్ ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2005లో మార్కెట్లోకి ప్రవేశించిన కోస్తా కాఫీ బ్రాండ్ వివిధ ప్రాంతాలలో విస్తరించినట్లు తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా స్టోర్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. సుమారు 60 స్టోర్లను విమానాశ్రయాలు, హైవేలు, ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేక ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే మెప్మా అర్బన్ మార్కెట్ లక్ష్యమని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. గాంధీనగర్లో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, పీఓ యూసిడి శకుంతల, స్థానిక కార్పొరేటర్ బాలి గోవింద్ తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్స్ ను సందర్శించి పొదుపు సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసి సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా మార్కెట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, టీఈలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

రామన్నపేటలో జడ్‌పి పాఠశాల ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ

సిఎం జగన్ పాలనలో కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని డీఈవో రేణుకా పేర్కొన్నారు. నాడునేడు ద్వారా రూ.2.06 కోట్ల వ్యయంతో రామన్నపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావుతో కలిసి ఆమె గురువారం ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను- సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ, ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రామన్నపేట - గుడిమెట్ల గ్రామాలకు చెందిన విద్యార్థులు కోనాయపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి వచ్చేదని.. నేడు ఆ పరిస్థితి లేకుండా రెండు గ్రామాల మధ్యలో నూతనంగా జిల్లా పరిషత్ పాఠశాల ఏర్పాటు చేయడంతో గ్రామస్తులంతా సంతోషంగా ఉన్నారన్నారు.

ఘనంగా నలంద డిగ్రీ ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యా సంస్థల్లో నూతన కోర్సులను రూపకల్పన చేశామని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు గల కోర్సులను ప్రారంభించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి సెక్రటరీ ప్రొఫెసర్ నజీర్ అహ్మద్ అన్నారు. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఎన్నో కొత్త కోర్సులు వచ్చాయని వాటి వలన విద్యార్థుల్లో ఆల్రౌండర్ నైపుణ్యం పెరుగుతుందని. విద్యార్థులకు అన్ని రంగాలపై ఆసక్తితో పాటు పరిశోధించే అవకాశం కూడా ఉండాలని అన్నారు. నలంద విద్యా సంస్థల చైర్మన్ ఎ.విజయబాబు మాట్లాడుతూ నలంద డిగ్రీ కళాశాలలో యూనివర్శిటీ సిలబస్‌తో పాటు అదనపు కోర్సులను కూడా అందిస్తున్నామని, దీని వలన విద్యార్థి డిగ్రీతో పాటు ఉపాధి అవకాశాలు పొందుతారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.అనూరాధ తొలుత వార్షిక నివేదికను అందించారు. అనంతరం నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.